



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్


### విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు

## రుచికరమైన ఆహారాన్ని అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.

మిగితా2లో



### విద్యారంగ అభివృద్ధి పై

## ప్రత్యేక దృష్టి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఎస్.టి. సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.( మిగితా..2లో )

---

### ప్రశాంత వాతావరణంలో

## వినాయక నిమజ్జనం జరగాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

, భైంసా,ఆగస్టు04,సూర్య మేజర్ న్యూస్ :

భైంసా పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా



కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు చేపట్టాయని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ( మిగితా..2లో )

### మధ్యాహ్న భోజన మెనూ

## సక్రమంగా అమలు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

ఆసిఫాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంక్షేమంలో భాగంగా చేపట్టిన మధ్యాహ్న భోజనంలో నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం




జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం జెండాగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యత, హాజరు పట్టికలు,పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని మధ్యాహ్న భోజనం మెనూ ద్వారా అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

మిగితా..2లో

## ఈ.వి.ఎం.ల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో




గల ఈ.వి.ఎం. గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ.వి.ఎం. గోదాము వద్ద భద్రత సిబ్బందితో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రామచందర్, సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

### సొంతింటి కలకై సీఐటీయూ ఆధ్వర్యంలో

## వినూత్న కార్యక్రమం

### - లాభాల ప్రకటన, మారుపేర్ల సవరణకై 15వ తారీఖున జిఎం కార్యాలయాల ఎదుట ధర్నా- సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్, బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్

కాసిపేట, సెప్టెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్ :

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న వినూత్న కార్యక్రమంలో బాగంగా ఈ నెల 15వ తారీఖున నిర్వహిస్తున్న జిఎం కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమంలో కార్మికులు భాగస్వామ్యులవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు





డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్, బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్‌లు కోరారు. గురువారం కాసిపేట 2 గని పై సొంత ఇంటి కలపై కార్మికుల అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఈ నెల 11,12వ తారికుల్లో చేయనున్న ఓటింగ్, లాభాల ప్రకటన, వాటా చెల్లింపు మారుపేర్ల సవరణ వంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేరుస్తామని సింగరేణి ఎన్నికల్లో అన్ని యూనియన్లు, ( మిగితా..2లో )

### కడం ప్రాజెక్ట్ కు కొనసాగుతున్న

## వరద ఉధృతి

కడెం, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుంది.దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు 5 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నరు.ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 19014 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 5 వరద గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 31604 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు.కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 4.699 టీఎంసీలు కాగ ప్రస్తుత నీటి మట్టం 695.825 అడుగులు 3.646 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రవాహ ప్రాంతాలకు ఎవరు కూడా వెళ్లకూడదని ప్రాజెక్టు అధికారులు సూచిస్తున్నారు. కడెం ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు కోరారు.

# విద్యారంగ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**



అనంతరం తాండూర్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి పెద్ద చెరువు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. వినాయక శోభాయాత్ర అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం ప్రాంతంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐ.బి. ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండలిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన ప్రాంతంలో లైట్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండళ్లు రిజిస్ట్రేషన్ అయిన ప్రకారం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులకు తావు లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మండళ్ల నిర్వాహకులు మార్గదర్శకాలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన మెనూ సక్రమంగా అమలు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**మొదటి పేజీ తరువాయి...**

వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకలలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంకుశాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలకై సీఐటీయూ ఆధ్వర్యంలో

# వినూత్న కార్యక్రమం

### - లాభాల ప్రకటన, మారుపేర్ల సవరణకై 15వ తారీఖున జిఎం కార్యాలయాల ఎదుట ధర్నా - సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్, బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇవ్వడం జరిగిందని, గెలిచిన తర్వాత అసెంబ్లీలో మాట్లాడకుండా దాటవేస్తున్న కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేల తీరు సరికాదన్నారు. గెలిచిన సంఘం కమిటీ వేసిందని చెబుతూనే ప్రభుత్వం చేతిలో ఉందని అంటున్నారని, అసలు ఆ కమిటీ నివేదిక ఎప్పటిలోగా ఇస్తుందో, యాజమాన్యం యాజమాన్యంచే లాభాల ప్రకటన ఎప్పటిలోగా చేప్పిస్తారో మాత్రం చెప్పడం లేదన్నారు. సింగరేణి కార్మికులకు యాజమాన్యం సొంతింటి కల నెరవేర్చడం వలన క్వార్టర్ల పై ఎలాంటి ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదని ప్రభుత్వానికి టాక్స్ లు కట్టడం తప్పుతుందని, 2011 లో అగ్రిమెంట్ చేసుకుని అధికారులకు అమలు చేస్తున్న అలవెన్స్ లపై ఐటి మాఫీ ఒప్పందాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉండదని, వీటివలన యాజమాన్యానికి ఆర్థికంగా లబ్ధి జరుగుతుందన్నారు. సొంతింటి కలపై అవగాహన కల్పిస్తూ పోరాటం చేస్తున్న తీరును జీర్ణించుకోలేని రియాజ్ అహ్మద్ లాంటి నాయకులు ఉన్న కాడి నుండి కదలకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడమే తప్ప ఎలాంటి పోరాటం చేయకుండా మీకు యాజమాన్యం చెవిలో చెప్పిందా అని అడగడం చూస్తుంటే యాజమాన్యాలు చెవిలో చెప్తేనే కార్మిక సంఘాలు అడుగుతాయా అనేది తెలుసుకోవాలన్నారు. స్వంతింటి కలకై చేస్తున్న పోరాటంలో గని సీనియర్ కార్మికుడు డి గోపాలకృష్ణ యూనియన్ లో చేరగా ఆయనను కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ బుద్ధ సురేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ధనిశెట్టి సురేష్, షిఫ్ట్ ఇంచార్జ్ నామాని సురేష్, ఆర్గనైజర్ విద్యాసాగర్, టెక్నికల్ ఇన్చార్జి నవీన్, రాజ్ కుమార్, ప్రశాంత్, మనోజ్, జాకీర్, సాయికుమార్, రమేష్, నవీన్, సూరజ్, శ్రీశైలం, రాజేష్, హరీష్, సంపత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగాలని ఆకాంక్షించారు. గడ్డెన్న వాగు పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, భైంసా సబ్ కలెక్టర్లను సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు మండపాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు.అనంతరం తానూరు మండలం బోసి గ్రామంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో జిల్లా కలెక్టర్, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి వినాయకుని చిత్రపటాలను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన రాయపూర్ కాండ్లి గ్రామస్తులు

**లోకేశ్వరం,సెప్టెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో ఇటీవలి కురిసిన



వర్షాలకు రోడ్లు ధ్వంసంకాగా కాండ్లి ఎక్స్ రోడ్డు నుండి గ్రామం వరకు మొరం పోసి ప్రయాణికుల ఇక్కట్లు తీర్చారు.గుంతలను పూడ్చడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణ,గ్రామ వీడిసి సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుబ్రహ్మ అవార్డును అందుకున్న

# గొల్లపల్లి మాధవి కి అభినందనలు

**సోన్, సెప్టెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025-26 గాను గురు బ్రహ్మ అవార్డు ను నిర్మల్ లోని వశిష్ట హై స్కూల్ ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి కి ప్రదానం చేశారు.గత 25 సంవత్సరాలుగా విద్యారంగంలో చేస్తున్న కృషికి గాను ,తనలో ఉన్న నైపుణ్యాలను గుర్తిస్తూ ఈ అవార్డు ను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మాధవి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని , ఈ అవార్డు వల్ల తన బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు.మరింత కష్టపడుతూ విద్యార్థుల భవిషత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సహా ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు

# రుచికరమైన ఆహారాన్ని అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

వంట మనుషులతో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు తెలుసుకున్నారు. వంట సమయంలో శుభ్రత పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు.



విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ నెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయుల స్థానంలో బోధించిన తీరును పరిశీలించారు. విద్యార్థులను గణితం నుండి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గైర్హాజరైన విద్యార్థులపై వారి తల్లిదండ్రులతో మాట్లాడాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టులను వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ వారియర్స్ యూత్ తరపున విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఫలకలు ప్రధానం

**దస్తురాబాద్, సెప్టెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల యందు హిందూ వారియర్స్ యూత్ తరఫున పాఠశాలలో చదువుతున్న 75 మంది విద్యార్థులకు




పెన్నులు,నోట్ బుక్స్,పలకలు ప్రధానం చేయడం జరిగింది.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట వేణు యూత్ సభ్యులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీవో సుజాత మండల విద్యాధికారి గంగాధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట వేణు, యూత్ ప్రెసిడెంట్ మారలేని శ్రవణ్,ఉపాధ్యాయ బృందం కొమురయ్య, వెన్నెల, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఆర్ కె స్కూల్ ఆవరణలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం గురువారం స్థానిక ఎస్ ఆర్ కే ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది, పాఠశాల 9 10 తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించినారు, ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి నుంచి భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా ఎదిగిన తనను మేమందరం ఆదర్శంగా తీసుకొని భారత దేశ అభ్యున్నతి కోసం పాటుపడతామని తెలియజేయడం జరిగినది. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరినీ శాలువాలతో సత్కరించి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆహర్నిశలు కృషి చేయాలని వారిని మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోల శ్రీనివాసు, డోకూరి సోమశేఖర్, అంబాల రాజేందర్, ప్రధాన ఉపాధ్యాయుడు పెద్దపల్లి ఉప్పలయ్య. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



# పండుగలు శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలి

## - మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు



**మంచిర్యాల,సెప్టెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్ :** పండుగలు శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలనీ మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డు లో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఘనంగా సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా,శాంతియుత మార్గంలో నిర్వహించుకోవాలని అన్నారు ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను,నిమజ్జనోత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సామాజిక సేవలో ఆంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్‌లు, స్థానిక సీఐ ,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థుల అభివృద్ధికి పోలీసుల చేయూత

**కాగ జ్ నగర్ ,సెప్టెంబర్ 4 ,సూర్య మేజర్ న్యూస్.**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో గురువారం ఈస్గాం ఎస్సై , కాగజ్‌నగర్ రూరల్ సీఐ కలిసి పోలీస్ మిత్ర కార్యక్రమంలో భాగంగా గన్నారంలోని గిరిజన సంక్షేమ నివాస పాఠశాల విద్యార్థులకు 50 అట్లస్ పుస్తకాలు,10 ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులను అందజేశారు. అలాగే విద్యార్థులు తమ కెరీర్‌లో విజయవంతులు కావాలని వారికి మార్గదర్శనం చేశారు.



# రాష్ట్రస్థాయి యోగ పోటీలలో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలి

## - కేసరి ఆంజనేయులు గౌడ్ కొమరం భీమ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు

## - నిర్మల్‌కి బయలుదేరిన యోగా క్రీడాకారులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్04,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6వ తెలంగాణ రాష్ట్ర సబ్-జూనియర్ & జూనియర్ ఛాంపియన్‌షిప్ (బాలురు &బాలికలు-2025-26) నిర్మల్ జిల్లా కేంద్రం దివ్య గార్డెన్‌లో తేదీ: 5 నుండి 7 సెప్టెంబర్-2025 వరకు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో కుమురం భీమ్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నిర్మల్‌కు బయలుదేరిన విద్యార్థిని విద్యార్థులు యోగ క్రీడా విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని కొమరం భీమ్ యోగాసన



స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడుకొండలు. టీం మేనేజర్ కుమ్మరి మల్లేష్ అన్నారు.

# మరణించిన జీవిస్తున్న డోలి కృష్ణమూర్తి

## - నేత్రదానం తో ఇద్దరు అందుల జీవితంలో వెలుగులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తి వాస్తవ్యులు డోలి కృష్ణమూర్తి ఈ రోజున ఉదయం సికింద్రాబాద్ బృందావన్ కాలనీ లో అనారోగ్యంతో మరణించగా



జనహిత సభ్యులు డోలి సుకుమార్ వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం కొరకు వివరించగా వారి కుటుంబ సభ్యులు భార్య డోలి పుష్ప, కుమారులు నాగేంద్ర ప్రసాద్, సాయికృష్ణ పుట్టెడు దుఃఖం లోను నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం కు అంగీకరించడంతో డోలి సుధీర్ పర్యవేక్షణలో సదశయా ఫౌండేషన్ వారి సహకారంతో వాసన్ ఐ బ్యాంక్ సిబ్బంది నేత్రాలని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ నేత్రదాత డోలి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు మరియు సభ్యులు డోలి సుకుమార్ మరియు డోలి సుధీర్ లని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బోథ్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

## - ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి 13.24. మంజూరు



**నేరడిగొండ సెప్టెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్**

గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గిరిజన శాఖ జీవో నెంబర్ 240 ద్వారా నియోజకవర్గంలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 13.24 కోట్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. నేరడిగొండ మండలంలోని గౌలిగూడ గ్రామానికి రూ, 1.10 కోట్లు, బుర్కపల్లి గ్రామానికి రూ, 57 లక్షలు, సేవ దాస్ నగర్ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ, 3.35 కోట్లు, నారాయణపూర్ గ్రామానికి రూ, 20 లక్షలు, అలాగే తాంసి మండలంలోని వడ్డాడి నుంచి తాంసి వరకు రూ, 87 లక్షలు, తాంసి నుంచి కుచు లాపూర్ వరకు రూ, 1. 20 లక్షలు పొన్నారి నుంచి కప్పర్ల వరకు రూ 1.50 కోట్లు, జామిడి నుంచి సవర్గం వరకు రూ,1.80 కోట్లు, బండల నాగపూర్ నుంచి వడ్డాది వరకు రూ, 2.65, కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఆమె నెరవేర్చడానికి కష్టపడతానని ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గతంలో రోడ్లు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. నియోజకవర్గంలో ముందు ముందు కూడా రోడ్లు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు.

# నిమజ్జన శోభాయాత్రకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన హిందూ ఉత్సవ సమితి సభ్యులు

**సారంగాపూర్,సెప్టెంబర్ 5,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని జాం గ్రామంలో నిర్వహించే గణపతి నిమర్జనం శోభాయాత్రకు రావాల్సిందిగా,హిందూ ఉత్సవ సమితి,ఆధ్వర్యంలో బిజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి ఆహ్వానం పలికారు. వీరి ఆహ్వానానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు కరిపే విలాస్ సమితి సభ్యులు తిరుమల చారి,జంగం నవీన్, దాసరి ప్రశాంత్,బాలస్తూ నవీన్, ధాత్రిక రాము, పోలాస మధుకర్, సామల దిలీప్,కరిపే వినోద్, అల్లాడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన విద్య

## - డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**వాంకిడి సెప్టెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్**

పేద, గ్రామీణ వర్గాల విద్యార్థులకు తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందించడం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమని విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డాక్టర్ వై. వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం వాంకిడి మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రొఫెసర్ వెంకట రమణతో కలిసి సందర్శించిన ఆయన మాట్లాడుతూ, ఓపెన్ డిగ్రీలో చేరే విద్యార్థుల్లో పివిటిజి ఆదివాసులకు సమత సపోర్ట్ స్కీమ్ ద్వారా రూ. 500 ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ట్రాన్స్‌జెండర్ విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కనకయ్య మాట్లాడుతూ, తమ కళాశాలలో ఓపెన్ డిగ్రీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని యూనివర్సిటీని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# నిర్మల్ నుండి తిరుపతి అరుణాచలం బస్సు

**నిర్మల్ సెప్టెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఈ నెల 16 తేదీ మంగళ వారం మధ్యాహ్నం ఒంటి గంటకు బయలు దేరి 17 వ తేదీ ఉదయం 6 గంటలకు చేరుకుంటుంది. దిగువ తిరుపతిలో శ్రీనివాస కాంప్లెక్స్‌లో సర్వదర్శనం టికెట్లు తీసుకొని వారు ఇచ్చిన టైమ్‌లో శ్రీవారి దర్శనం చేసుకోవచ్చు. టికెట్లో ఉన్న టైమ్ లోపల దిగువ తిరుపతిలో గోవింద రాజుల దర్శనం, పద్మావతి అమ్మవారి దర్శనం చేసుకొని తిరుమల చేరుకొని స్వామి వారిని దర్శించుకొని తెల్లవారి 18 వ తేదీ రోజు ఉదయం 6 గంటలకు తిరుపతి నుండి బయలు దేరి కానిపాకం వరాహ సిద్ధి వినాయక టెంపుల్ దర్శించుకొని తమిళనాడులోని తిరువన్న మలై అరుణాచలేశ్వరుని దర్శనం గిరి ప్రదక్షిణ చేసుకొని తిరిగి నిర్మల్ చేరుకొనును. 5 రోజుల యాత్ర ఉంటుందని, ఒకరికి 6300/- రూపాయలు పోవడానికి, రావడానికి ఉంటుందని ఈ అవకాశం సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ కే. పండరి తెలిపారు. మరిన్ని వివరాలకు 9959226003, 83280 21517, 73828 42582 లో సంప్రదించాలని ఆయన కోరారు.






# తాసిల్దార్ బాధ్యతలు చేపట్టిన డి. వెంకటేశ్వరరావు

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:** చింతలమానేపల్లి మండల నూతన తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన డి. వెంకటేశ్వరరావు. గతంలో పనిచేస్తున్న ఎమ్మార్వో కే రమేష్ బదిలీపై వెళ్లగా తహసిల్దార్ బాధ్యతలను డిప్యూటీ తాసిల్దార్ మడావి దౌలత్ బాధ్యతలు స్వీకరిస్తుండగా గురువారం వెంకటేశ్వరరావు బదిలీపై చింతల మానేపల్లి మండలానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. వారికి రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. డిటి మడావి దౌలత్, ఆర్ ఐ జాఫర్ అహ్మద్, గిర్దవరి విజయ్, జూనియర్ అసిస్టెంట్లు, రేవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## రెసిడెన్షియల్, మైనారిటీ ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాల ఏర్పాటు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆదేశానుసారం బెల్లంపల్లి గురుకుల మైనార్టీ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో




212 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 15 మంది విద్యార్థులకు జ్వరాలుగా గుర్తించి పరీక్షలు చేయించడం జరిగింది. మలేరియా డెంగ్యూ ఎలాంటి పాజిటివ్ కేసులో నిర్ధారణ కాలేదు. అదేవిధంగా చర్మ సంబంధిత 8 మంది విద్యార్థులు, కంటికి సంబంధించిన ఇద్దరు విద్యార్థులు ఇతర సమస్యలతో 24 మందిని గుర్తించి వైద్య శిబిరంలో చికిత్స అందించడం జరిగింది. అనంతరం పాఠశాలలో దోమల మందు పిచికారి చేయించడం జరిగింది. ఈ పాఠశాలలో వైద్యాధికారుడు మూడు రోజులపాటు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులందరూ తమ పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలో వైద్య శిబిరంలో ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరిత, ఆర్ బి ఎస్ కే సిబ్బంది పద్మ, డి పి హెచ్ ఎన్, వైద్య సిబ్బంది మరియు ఆర్బిఎస్ వైద్యులు, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిని ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్ ,సెప్టెంబర్04, సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ మండల కేంద్రంలోని సమగ్ర గిరిజన సంస్థ కార్యాలయ వసతి గృహాల మండపాన్ని గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ




సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఖుస్బు గుప్తా మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్నా రని, నిమజ్జనాన్ని ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనాన్ని జరుపుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. అనంతరం మండపం వద్ద చిన్నారులతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఆమె వెంట ఐటిడిఏ ఏవో దామోదర్ స్వామి, సహాయ కోశాధికారి పవన్ కుమార్, పిహెచ్ఓ సందీప్ కుమార్ , ఏపీఓపివిటీజీ మెస్రం మనోహర్, ఐ టి డి ఏ కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి వడూరులో పాలాభిషేకం

**నేరడిగొండ సెప్టెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్.** సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రిజర్వేషన్ల అమలు కోసం 50% నిబంధన ఎత్తి వేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి వడూరులో బీసీ నాయకులు పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గజేందర్ హాజరైనారు. వడూర్ బీసీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించెందుకు తీసుకున్న ఏ నిర్ణయం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్, కొప్పుల ఉషన్న, గంగారెడ్డి, బోల శెట్టి రాములు, సాంగ్ భోజన్న, పాల వెంకటరమణ, గుడ్ల పెద్దబాపు, కొప్పుల భోజన్న, ప్రవీణ్, వడూరు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## పాలగోరిలో ఆదివాసుల పేరిట భూమి అసలే లేదు : ఎఫ్డిఓ రామ్మోహన్

**జన్నారం, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

పాలగోరి అటవీ ప్రాంతంలో ఆదివాసీల పేరిట పట్టా అసలే లేదని, వారు అనవసరంగా ఈ ప్రాంతానికి వచ్చి మాయమాటలు చెప్పి గుడిసెలు వేసుకొని, చెట్లను నరుకుతున్నారని ఇలాగే కొనసాగితే చూస్తూ ఊరుకోబోమని ఎఫ్డిఓ రామ్మోహన్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం జన్నారం అటవీ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ్మోహన్ మాట్లాడుతూ పాలగోరి ప్రాంతమంతా కోర్ ఏరియా ప్రాంతమని, పూర్వీకుల నుంచి వచ్చిన వారసత్వంగా వస్తున్న భూమి అని ఆదివాసీలు చెప్పుకుంటున్నారని, అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 1940 లో




కవ్వాల్ ఫారెస్ట్ బ్లాక్ గా ఏర్పడిందని, 1990లో సంచరిగా మారిపోయిందని అన్నారు. సర్వే నెంబర్ 112లో 9600 ఎకరాల భూమి అటవీ ప్రాంతమేనని, ఇది తమదేనని ఆదివాసీలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. అక్కడ గుడిసెలు వేసుకున్న వారంతా జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాలకు చెందిన వారని, వారికి ఇక్కడ పూజ చేసుకుని వెళ్ళిపోతామని చెప్పి నివాసాలు ఏర్పాటు చేసుకొని చెట్లను నరకడం ప్రారంభించారని అన్నారు. అనేకసార్లు వారితో కౌన్సిలింగ్ సైతం నిర్వహించడం జరిగిందని అయినా పట్టించుకోకుండా మకాం వేశారని అన్నారు. ఇప్పటికైనా ఆదివాసీలు అక్కడి నుంచి వెళ్ళిపోవాలని, లేకపోతే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామ్మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో జన్నారం, ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, శ్రీధరా చారీ లు ఉన్నారు.

## ఘనంగా ముగసిన గణేష్ ఉత్సవాలు - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్

**ఉట్నూర్ ,సెప్టెంబర్04, సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ మండలం లింగోజితండా ఎక్స్ రోడ్ గ్రామంలో తొమ్మిది రోజుల గణేష్ ఉత్సవాలను చాలా ఘనంగా చేసుకున్నారు. ముఖ్య అతిథిగా ఏ ఎస్ పి



కాజల్ సింగ్ వచ్చారు. పూజలు చేసి ఏనుగు బొమ్మలను తయారు చేసిన వారికీ సన్మానం చేశారు. అనంతరం నిమర్జన సమయంలో జాగ్రత్త వాహిచాలి అని,ఎవరు కూడా మద్యపానానికి, ఎలాంటి చెడు అలవాటులకు గురికావద్దు అని అక్కడ యూత్ యువకుల చెప్పారు. గ్రామ ప్రజలు ఏ ఎస్ పి. కాజల్ సింగ్ సన్మానం చేశారు. ఉట్నూర్ సీఐ. మాడవి.ప్రసాద్ పూజలు చేసారు. అనంతరం. సీఐ కి గ్రామస్తులు సన్మానించారు. అనంతరం గ్రామ నాయక్. నాందేవ్ నాయక్ మాట్లాడుతు తొమ్మిది రోజులు అన్న దాన కార్యక్రమాలు జరిగాయని, తొమ్మిది రోజులు చాలా భక్తి శ్రద్ధలతో పూజలు చేసాము. చాలా బాగా జరుపుకున్నాము. యువకులకు ఎలాంటి చెడు అలవాటు లోను కావద్దు ఎలాంటి గొడవలు లేకుండా చేసుకోవాలి. అని యువకులకు చెప్పు కొచ్చారు. ఈ కార్యక్రమంలో కారోబారి ధన్సింగ్. మాజీ సర్పంచ్. హరి నాయక్. యూత్ ప్రసీడెంట్.రాథోడ్. అజయ్. గణేష్ మండలి నిర్వహకులు. జాదవ్. రవి కిరణ్. జాదవ్. వినోద్ రాథోడ్. సంజీవ్. రాథోడ్. అరవింద్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్.

**నేరడిగొండ సెప్టెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వడూర్ గ్రామంలో వివిధ గణేష్ మండలి సభ్యుల ఆహ్వానం మేరకు రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి వివిధ



మండపాలలో ఏర్పాటుచేసిన గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అన్ని పూజలలో కన్నా గణనాథుని పూజ ముఖ్యమని, ముందుగా ముందుగా గణనాథుని పూజలు చేస్తారని అన్నారు. సంవత్సరంలో ఒకసారి జరిగే గణేష్ నవరాత్రులలో ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజలు ఆచరించి గణనాథునికి వీడ్కోలు పలకాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వచ్చినందుకు వడూర్ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు బలరాం జాదవ్ కు శాలువాతో సన్మానించారు. పూజా కార్యక్రమాలలో వాడూరు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దంతనపల్లిలో బద్దం నాగేందర్ రెడ్డి పార్తిపదేహానికి నివాళు లర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ ,సెప్టెంబర్04, సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ మండలం దంతనపల్లి-రెడ్డి వాడకు చెందిన బద్దం నాగేందర్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



చెందారు. బుధవారం ఆయన అంత్యక్రియలు దంతనపల్లిలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పుష్పాంజలి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.నాగేందర్ రెడ్డి మరణం తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.సుగుణక్క వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జాదవ్ సునీల్, రెడ్డి, ఏఎంసి. వైస్ చైర్మన్ బానోత్ జ్యైంత్ రావ్, సందీప్ రెడ్డి, మల్లారెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న బ్యాంకు సిబ్బందికి సన్మానం

**సిరికొండ, సెప్టెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్,**

సిరికొండ మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు విజయ్ కరీంనగర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్కి బదిలీ కాగా



వారిని గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్లో పలువురు సిబ్బంది, సహచరులు మరియు స్థానికులు శాలువాతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వారి సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ కొత్త బాధ్యతల్లో సఫలతలు సాధించాలని కోరారు.

## ఘనంగా ఏక్ పేడ్ మాకేనాం కార్యక్రమం - పాల్గొన్న ఎంపీడీవో కోట ప్రసాద్

**కాగజ్నగర్ ,సెప్టెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ గర్ పట్టణంలో గురువారం రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పాత) కాగజ్ నగర్ లో నిర్వహించిన ఏక్ పేడ్





మాకే నాం కార్యక్రమంలో కోట ప్రసాద్ ఎంపిడీఓ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర గురించి వివరించారు. తరువాత మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో కూడిన రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవాజి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలోని వినాయక మండపాన్ని సందర్శించిన

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,సెప్టెంబర్04,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని జిల్లా



కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రోజున దర్శించుకున్నారు. గణేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ మండప నిర్వహకులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంలో వినాయక శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు.అనంతరం సమీపంలో గల రాధాకృష్ణ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తాసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు, విద్యార్థుల గైర్హాజరపై

# ప్రతి రోజు సమీక్షించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపై మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు సమీక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో దహేగాం, బెజ్జూర్, పెంచికల్ పేట, చింతల మానేపల్లి మండలాల మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 10 గంటలలోపు మండల



విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థుల గైర్హాజరు పై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షించాలని తెలిపారు. 50 శాతం విద్యార్థులు గైర్హాజరు అవుతున్నారని, ఇందుకు గల కారణాలను తెలుసుకొని సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సమన్వయకర్త అబిద్ అలీ, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా శోభయాత్ర నిర్వహించే రూట్ మాప్, ఇతర ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి. సి. పి. ఎ. భాస్కర్, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అనంతరం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డి సి పి, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వినాయక శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి,

## ఖానాపూర్ ఎమ్మెల్యే చిత్రపటాలకి పాలాభిషేకం

**సిరికొండ, సెప్టెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్,**

సిరికొండ మండలంలోని లక్కంపూర్ దశ్రు పటేల్ గూడ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకి సిరికొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులంతా కలిసి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి తమకు రోడ్డు కావాలని కాళ్లు అరిగేలా తిరిగిన తమను ఎవరూ పట్టించుకోలేదని, కాంగ్రెస్ నాయకులు మాటిచ్చి నేడు బీటీ రోడ్డును మంజూరు చేయించారని అన్నారు.ఈ సందర్భంగా వారికి గ్రామ పెద్దలు మహిళలు, యువతీ యువకులు, వృద్ధులు, గ్రామస్తులంతా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్,రంజాన్,లక్ష్మణ్,షేక్ ఇమామ్,మాజీ సర్పంచ్ పెందుర్అనిల్ కుమార్,గ్రామస్తులు దశ్రు పటేల్, విజయ్ కుమార్,తిరుపతి,ప్రభాకర్,గ్రామ పెద్దలు మహిళలు యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**కాగజ్నగర్,సెప్టెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్:**

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్నగర్లో గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాలఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ,సిబ్బంది కలిసి పూల మాల వేసి, కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. అంతే కాకుండా కళాశాల టీచింగ్ స్టాఫ్ అందరినీ విద్యార్థులు కొనియాడారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి విద్యార్థులను ఉద్దేశించి వారు బాగా చదువుకొని భవిష్యత్లో మంచి స్థానాలలో స్థిర పడాలని, కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో కళాశాల టీచింగ్ స్టాఫ్ అందరినీ శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నరసింహం, కళాశాల కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్, టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.




## వాంకిడి మండల నూతన ఎంపీడీవోగా జావీద్

**వాంకిడి, సెప్టెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలో ఎంపీడీవోగా ఖాజా అజాజోద్దిన్ జావీద్ బాధ్యతలు



స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో వీ.ప్రవీణ్ కుమార్ పదవీ విరమణ పొందగా, చింతలమానేపల్లి ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తాత్కాలికంగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం జావీద్కు వాంకిడి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది నూతన ఎంపీడీవో జావీద్ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన ఎంపీడీవో జావీద్ మాట్లాడుతూ, "జిల్లా అధికారులు సమయానుసారంగా ఆదేశాలు ఇచ్చినప్పుడల్లా, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో సమన్వయం చేస్తూ వాంకిడి మండల అభివృద్ధి కోసం కృషి చేస్తాను" అని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం.

**నేరడిగొండ సెప్టెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని బుర్కపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బురకపల్లి గ్రామస్తులు అంత కలిసి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గతంలో బుర్కపల్లి గ్రామానికి బీటీ



రోడ్డు మంజూరు చేయిస్తారని మాట ఇచ్చారని అన్నారు. ఇప్పుడు బీటీ రోడ్డు మంజూరు చేయించారని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్కు పురుషులు మహిళలు యువతి యువకులు వృద్ధులు ధన్యవాదాలు తెలిపారు.

## పిడిఎఫ్ బియ్యం పట్టివేత.

**సిర్పూర్ టి, సెప్టెంబర్ 4, సూర్య న్యూస్:**

సిర్పూర్ టీ రైల్వే స్టేషన్ లో ప్రభుత్వం సరఫరా చేయు పిడిఎఫ్ బియ్యము అక్రమంగా మహారాష్ట్రకు సరఫరా అయితుందని నమ్మదగ్గ సమాచారం నిమిత్తం ఈరోజు అనగా 04.09.2025 గురువారం రోజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమలాకర్, తహసిల్దార్ రహీముద్దీన్ ఆధ్వర్యంలో సిర్పూర్ రైల్వే స్టేషన్లో తనిఖీ చేయగా పెద్ద ప్లాస్టిక్ సంచులు 45 మరియు చిన్న ప్లాస్టిక్ సంచులు 13 ప్రభుత్వం సరఫరా చేయు పిడిఎఫ్ బియ్యము మహారాష్ట్రకు అక్రమంగా తరలించుటకు సిద్ధంగా ఉండగా దానిని పట్టుకున్నాము, మరియు ఒక టీవీఎస్ ఎక్సెల్ టూ వీలర్ వెహికల్ రిజిస్ట్రేషన్ నంబర్ లేదు 6 ఏ .కేసు బుక్ చేసి, సీజ్ చేయడమైనది ఇట్టి సీజ్ చేసినటువంటి ప్రభుత్వం సరఫరా చేయు పిడిఎస్ బియ్యము దాదాపు 25 క్వింటాలు దాని యొక్క విలువ 90 వేల రూపాయలు అని, సీజ్ చేసినటువంటి పిడిఎఫ్ బియ్యంని ఎం ఎల్ ఎస్. పాయింట్ గోదాం సిర్పూర్ టి యందు కలెక్టర్ సి ఎస్ ఆదేశాలు. వచ్చేంతవరకు భద్రపరుచుటకు తరలించడం జరిగినది.



# సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

**○ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**○ చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని పిలుపునిచ్చిన సీఎండీ ఎన్.బలరామ్**




శ్రీరాంపూర్, సెప్టెంబర్ 04, సూర్య మెజార్ న్యూస్

పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు.ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు,సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది.దీనిపై ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు.ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగును అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం.గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం. ఈ వేడుకలలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, ఆర్కె-5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## లోకో పైలట్ల సమస్యలు కేంద్రం పరిష్కరించాలని డిమాండ్ - రైల్వే జీఎం కార్యాలయం ఎదుట లోకో పైలట్ ల ధర్నా.

**బెల్లంపల్లి సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా లోకో పైలట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో గురువారం సికింద్రాబాద్ రైల్వే జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లోకో పైలట్స్




అసోసియేషన్ బెల్లంపల్లి బ్రాంచి సెక్రెటరీ అజయ్ కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే డ్రైవర్లకు, గార్డులకు 25 శాతం రన్నింగ్ అలవెన్స్ ఇవ్వాలని, దేశంలో 17 జోన్లలో పనిచేస్తున్న రైల్వే ఉద్యోగులకు ఇస్తున్న 25 శాతం టీఏ అలవెన్స్ ను రైల్వే రన్నింగ్ స్టాఫ్ కు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనవరి 2024 నుంచి డీఏ 50 శాతం చేరుకున్న తర్వాత మైలేజి అలవెన్స్ 25 శాతం టీఏ రేట్ తో కలిపి పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పన్ను విధించిన ఆదాయం నుంచి 70 శాతం మైలేజీ అలవెన్స్ మినహాయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏ కే పటేల్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల లో చైల్డ్ రిహాబిలేషన్ సెంటర్

**మంచిర్యాల టౌన్,సెప్టెంబర్ 4,సూర్య మేజర్ న్యూస్:**

కేవలం మహా నగరాల కె పరిమితమైన చిల్డ్రన్స్ రిహాబిలేషన్ సెంటర్స్ ఇపుడు జిల్లా కేంద్రాలకు విస్తరిస్తున్నాయి. హైదరాబాద్ కు చెందిన అశోక్



చిల్డ్రన్స్ రిహాబిలేషన్ సెంటర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం ప్రారంభమైంది. ఈ సందర్బంగా సెంటర్ నిర్వాహకులు మాట్లాడుతూ నేటి సమాజం లో పిల్లల లో మానసిక వికాస సమస్యలు చాలా తీవ్ర మైన సమస్య గా మారిందాన్నారు.పిల్లలు టీవీ, మొబైల్లు కు అడిక్ట్ అవడం తో పిల్లల లో వన్ సైడ్ కమ్యూనికేషన్ మాత్రమే ఉంటుందని అన్నారు.పిల్లల మానసిక,శారీరక సమస్య ల తో బాధపడుతున్నా తల్లితండ్రులు హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లడం భారం గా మారడం తో చిల్డ్రన్స్ రిహాబిలేషన్ సెంటర్ మంచిర్యాల జిల్లా కేంద్రం లో ప్రారంభిస్తునట్టు తెలిపారు.మంచిర్యాల చుట్టు ప్రక్కన ప్రాంత పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లలు మాట్లాడడం రాకపోవడం,వినికిడి సమస్యలు,తదితర మానసిక,శారీరక సమస్య ల తో బాధపడుతున్న వారు ఈ సెంటర్ యొక్క సేవలును ఉపయోగించుకోవాలని కోరారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మందమర్రి జిఎం రాధాకృష్ణా

**మందమర్రి, సెప్టెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాధాకృష్ణ గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్‌లో గురువారం కలెక్టర్‌తో సమావేశమైన జిఎం రాధాకృష్ణ మందమర్రి సింగరేణి ఏరియాలోని కెకె ఓసి ఆర్ అండ్ ఆర్, భూసేకరణ వంటి సమస్యలపై కలెక్టర్ తో చర్చించారు.

## వినాయక నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి రామకృష్ణపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి రాజశేఖర్

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణంలో వివిధ వార్డుల్లో కొలువై ఉన్న వినాయకుల విగ్రహాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిమజ్జన కేంద్రల్లోనే నిమజ్జనం చేయాలని, అనుమతి లేని ప్రదేశాల్లో, లోతైన నీటిలో నిమజ్జనం చేయవద్దు. రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి రాజశేఖర్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా పట్టణ ప్రజలకు కొన్ని సూచనలు చేశారు, శోభాయాత్రకు ఉపయోగించే వాహన కండిషన్ బాగుండేలా చూసుకోవాలి.వాహన డ్రైవర్ మద్యం సేవించకుండా చూసుకోవాలి, నిర్లక్ష్యంగా వాహనం నడపకుండా చూడాలి. ఊరేగింపు సందర్భంగా డి. జె లకు ఏటువంటి అనుమతి లేదు, బాణాసంచా కాల్చడం నిషేధం, పై ఆజ్ఞలను ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. నిమజ్జనం కోసం వెళ్లే దారిలో పోలీసుల సూచనల ప్రకారం ట్రాఫిక్ నియమాలు పాటించాలి. మద్యం సేవించి నిమజ్జనానికి రావద్దు. అలాంటి వారిని గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయండి. ఎవరైనా ప్రమాదంలో చిక్కుకున్నా వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. జనం ఎక్కువగా గుంపుగా నిలవకండి. మీ కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోండి. చిన్నపిల్లలు, వృద్ధులు గుంపులో తప్పిపోకుండా జాగ్రత్త పడండి. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎవరైనా పోలీసుల సూచనలు పాటించకుండా శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అని అన్నారు.

## డివిజనల్ ఫారెస్ట్ అధికారిని కలిసిన మందమర్రి జిఎం రాధాకృష్ణా

**మందమర్రి, సెప్టెంబర్ 4, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా డివిజనల్ ఫారెస్ట్ అధికారి (డిఎఫ్ఓ) శివ ఆశిష్ సింగ్ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్) ను మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ గురువారం కలెక్టర్ సముదాయ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మందమర్రి సింగరేణి ఏరియా రామకృష్ణాపూర్ లోని ఆర్కే.ఓ.సి ఫారెస్ట్ ల్యాండ్ డైవర్షన్ గురించి ఇరువురు చర్చించారు.

## గణనాథుడి శోభాయాత్రకు మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ సభ్యులు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గణ నాథుడి శోభాయాత్రకు మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణను కమిటీ సభ్యులు గురువారం ఆహ్వానించారు. పట్టణంలోని మండపాలలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు ఆయా పుర వీధుల గుండా శోభాయాత్రగా బయల్దేరి రాజీవ్ చౌక్ నుండి గోదావరి నదికి నిమజ్జనానికి బయల్దేరుతాడని జిఎం కు వివరించారు. అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిఎంను శాలువాతో సత్కరించారు. నవరాత్రులు భక్తుల నుండి విశిష్ట పూజలు అందుకున్న బొజ్జ గణపయ్యను ఘనంగా శోభాయాత్రగా నిమజ్జనానికి తీసుకెళ్లాలని మండపాల నిర్వాహకులను కమిటీ సభ్యులు గాండ్ల సమ్మయ్య, పెద్దపల్లి ఉప్పలయ్య కోరారు.

## గోడిసెర గ్రామంలో వినాయక నిమజ్జనం

**లోకేశ్వరం,సెప్టెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని గొడిసెర గ్రామంలో తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకొని గురువారం రోజున ఏటువంటి ఆర్భాటాలు లేకుండా,డీజేలు లేకుండా హిందూ సాంప్రదాయ పద్ధతిలో సాంస్కృతిక కార్యక్రమాలతో భాజా భజంత్రీలతో నిమజ్జనం ఉత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ పి ఎం ( జే .కే. ) పేపర్ మమిల్లులో జరిగిన ప్రమాదానికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలి - ముంజం ఆనంద్ కుమార్

**కాగజ్నగర్ , సెప్టెంబర్ 4 , సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని.జే.కే.పేపర్ మిల్లు యాజమాన్యానికి స్దానికులు అంటే అంత చూలకనా? ప్రమాదం జరిగిన తర్వాత కనీసం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వని యాజమాన్యం, ఎక్కడ వాళ్ల భాగోతం బయట పడుతుందనో కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేశారు. సిర్పూర్ పేపర్ మిల్లులో ఫైబర్ లైన్ లో అమెజాన్ కాంట్రాక్టర్ కింద పని చేసే ఆన్నం దాసరి భాస్కర్ (41) బుధవారం మధ్యాహ్నం పల్ప్ మిల్లులో పనిచేస్తుండగా వేడి నీరు పడడం తో 80% ప్రమాదం జరిగింది. కాగజ్ నగర్ లో ఫస్ట్ ఎయిడ్ చేసి వైద్య చికిత్స కొరకు హైదరాబాద్ కు తరలించారు. యాజమాన్యం తప్పించుకునే ప్రయత్నం మానుకొని మెరుగైన వైద్య చికిత్స చేయించాలి. తరచూ జరుగుతున్న ప్రమాదాలపై, అలాగే ఈమధ్య జరిగిన ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ ప్రభుత్వం చేపట్టాలి బాధితునికి న్యాయం జరిగేలా చూడాలని సిర్పూర్ నియోజకవర్గ సిపిఎం పార్టీ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు.

## జిల్లా విద్యారంగాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం

**నిర్మల్,సెప్టెంబర్ 04,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దర్శనం భోజన్నకు జిల్లా పక్షాన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యావేత్తలకు, విద్యా ప్రమాణలకు నిర్మల్ జిల్లా ఖ్యాతి గడించి చదువుల తల్లి జిల్లాగా పేరు ప్రఖ్యాతులు ఉన్నటువంటి నిర్మల్ జిల్లాకు జిల్లా వాసి అధికారిగా రావడం సంతోషకరమైన విషయమని, జిల్లా విద్యారంగాన్ని తెలంగాణలోని అగ్రగామి గా నిలపడానికి విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయ లోకం అంతా కృషి చేయాలని, పారదర్శకతకు జవాబుదారీతనానికి ప్రతీక గా నిలపడానికి మార్గదర్శనం చేయాలని తపస్ జిల్లా పక్షాన వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తపస్ నిర్మల్ జిల్లా ఇంచార్జ్ శశిరాజ్,జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్, సుదర్శన్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రాజేశ్వర్,వాసుదేవ రెడ్డి,అజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

